


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 9 ఏప్రిల్ 2025

## సన్న బియ్యం లబ్దిదారూని ఇంట్లో భోజనం

### : కలెక్టర్ క్రాంతి వల్లూరు





- సన్న బియ్యం తో పేదల జీవితాల్లో చిరు నవ్వులు
- సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు మేలు.
- సన్న బియ్యం పేదలకు వరం

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

మిగతా 5లో

## సూర్య కథనానికి స్పందన


అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ శివారులో అనుమతిలు లేకుండానే అక్రమ నిర్మాణాలు అనే శీర్షికన ఈనెల 7 న కథనం ప్రచురించడం జరిగింది. ఈ కథనానికి స్పందించి మండల అధికారి ఎంపీ ఓ శ్రీనివాస్. ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి కిషోర్. సంబంధిత వెంచర్ నిర్వాహకులకు వెంచర్ వద్దకు వెళ్లి నోటీసులు ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలకు జరుగుతున్న పనులపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి
- హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 4లో

## రాజ్యాంగా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు నిరసనలు వ్యక్తం చేయాలి



మిగతా 5లో

## దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం – ప్రత్యేక ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి

### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





మిగతా 4లో

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం 5వ రోజు పాదయాత్ర







నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాదయాత్ర 5వ రోజుకు చేరుకుంది. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17వ, 18వ డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు. అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, కడియాల ఇందిరా, చౌదరి, జగదీష్ యాదవ్, కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, జగన్ యాదవ్, అంజి బాబు, కృష్ణ గొల్ల, రమణి, హరీష్, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, వెంకటేష్ పటేల్, రాజి రెడ్డి, రాజేందర్, జిత్తు, ఏలూరి సత్య (నాని), పంగా శ్రీనివాసరావు, ఫణి, సత్య ప్రసాద్, ప్రసాద్, శ్రీశైలం, ప్రవీణ్ రెడ్డి, రాములు నాయక్, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), సురేష్ రెడ్డి, శరత్, మధుసూదన్ రెడ్డి, వీర బాబు, హరియా నాయక్, సాయి, ప్రేమ్, కోటేశ్వరి, నాగిన, సాయి రాజ్, నవ్య, మౌలేశ్వరరావు, నారాయణ రెడ్డి, మురళి, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, లక్ష్మణ్, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, కరుణ, రమ, వరలక్ష్మి, సరిత రెడ్డి, రాణి, మొహమ్మద్, రఘు, హరి బాబు, నర్సింగ్ రావు, క్రాంతి, దినేష్, శివ నాగరాజు యాదవ్, రామానాయుడు, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# బంజారాహిల్స్‌లో డాగీ విల్లేని ప్రారంభించిన చంద్రబోస్

## పెట్స్ అందించే ప్రేమ అమూల్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ శునకం మనిషికి అత్యంత ఆత్మీయ నేస్తమని నిస్వార్థంగా మనల్ని ప్రేమించే వాటిని తిరిగి ప్రేమించడం బాగోగులు చూడడం మన బాధ్యత టాలీవుడ్ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ అన్నారు. నగరంలోని బంజారా హిల్స్ రోడ్ నంబర్ 11లో ఏర్పాటు చేసిన కొత్త, అత్యాధునిక డాగీ విల్లే ని వ్యవస్థాపకురాలు అమృత వర్షిణి నల్ల తో కలిసి అయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ ఇక్కడి డాగీ విల్లే లో ముఖ్యంగా శు నకాలను ఎక్కడా బంధించి ఉంచకుండా స్వేచ్ఛగా విహరించే వాతావరణం కల్పించడ%శీ% బాగుందన్నారు. శునకం పరిమాణం, వయస్సు స్వభావాన్ని బట్టి వాటికి వేర్వేరు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ సెంటర్ ను చూసి తనలో కలిగిన భావోద్వేగాలని అయన అప్పటికప్పుడు ఓ పాట రూపంలో ఆకట్టుకునేలా పాడి వినిపించారు. డాగీ విల్లే వ్యవస్థాపకురాలు అమృత వర్షిణి నల్ల మీడియాతో మాట్లాడుతూ, డాగీ విల్లేలో కేజ్-ఫ్రీ బోర్డింగ్, డేకేర్, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, స్పా, బిహేవియర్ థెరపీ, డాగ్ బోర్డింగ్, గ్రూమింగ్, డాగ్ వాకర్, స్పా వంటి అనేక రకాల సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రత్యేకంగా రూపొందించబడిన వాతావరణంలో శునకాల బాగోగులు చూసుకోవడం మాత్రమే కాకుండా వాటికి శిక్షణ ఇవ్వడానికి సంరక్షించడానికి తాము పూర్తి అంకితభావంతో దీనిని ఏర్పాటు చేశామని తెలిపారు.

# ఆడియోలో అధునాతన పరిజ్ఞానం : ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్









హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ప్రఖ్యాత ఆడియో టెక్నాలజీ మార్గదర్శకుడు, బ్రాండెన్ బర్గ్ ల్యాబ్స్ జీఎంబీహెచ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి, జర్మనీలోని ఇల్మెనావ్ టెక్నికల్ విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ కార్ల్ హీన్జ్ బ్రాండెన్ బర్గ్, 'ఆడియో, అకౌస్టిక్స్కు సిగ్నల్ ప్రాసెసింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆడియో రంగంలో చోటుచేసుకుంటున్న అధునాతన పరిజ్ఞానంపై లోతైన అవగాహన కల్పించారు. హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) మంగళవారం సిగ్నల్ ప్రాసెసింగ్, అంతర్జాతీయ కెరీర్ అభివృద్ధి రంగాల విశిష్ట వక్తలతో నిపుణుల ఉపన్యాసాల శ్రేణిని నిర్వహించింది. ఆడియో కోడింగ్ పరిణామం, శ్రవణ అవగాహనలో పురోగతి, మ్యూజిక్ ఇన్ఫర్మేషన్ రిట్రీవల్ (ఎంఐఆర్), స్పేషియల్ ఆడియో,హెడ్ ఫోన్ ఆధారిత లిజనింగ్ టెక్నాలజీ ల వంటి ఉద్భవిస్తున్న ధోరణులను ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్ వివరించారు. ఎంపీ3 ఫార్మాట్ కీలక ఆవిష్కర్తలలో ఒకరిగా పేరొందిన ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్, ఓకియానోస్ ప్రో, పార్టీ వంటి అత్యాధునిక సాంకేతికతలపై లోతైన అవగాహన కల్పించారు. లీనమయ్యే ఆడియో అనుభవాల భవిష్యత్తు పథం గురించి విహంగ వీక్షణం చేశారు. రూమ్ అకౌస్టిక్స్ ఇంటిగ్రేషన్, రెండరింగ్ టెక్నిక్ పురోగతి, వాటిని వ్యక్తిగతీకరించడం గురించి చెప్పారు. 2026 నాటికి క్యూ4లో ప్రారంభించే అవకాశం ఉన్న బిల్ట్-ఇన్ హెడ్-ట్రాకింగ్ సెన్సార్ లతో కూడిన కొత్త హెడ్ ఫోన్ ఉత్పత్తి కోసం ప్రణాళికలను కూడా ఆయన వెల్లడించారు.

ఆయనతో పాటు న్యూఢిల్లీలోని సెరాఫిమ్ కమ్యూనికేషన్స్ ఎల్ఎల్పీ వ్యవస్థాపకురాలు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సునందరావు-ఎర్డెమ్, 'జర్మనీలో వృత్తిపరమైన అవకాశాలు' అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువ ఇంజనీర్లకు ప్రపంచ కెరీర్ అవకాశాలను, ముఖ్యంగా జర్మన్ ఆవిష్కరణ, సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో అన్వేషించడానికి మార్గాల ను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ చర్చలు ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిశాయి. అతిథులిద్దరూ విద్యార్థుల ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. తొలుత, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, అతిథులను సత్కరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈఈసీఈ ప్రొఫెసర్ టి.త్రినాథరావు వందన సమర్పణ చేశారు. అంతర్జాతీయ సహకారాలను పెంపొందించడంతో పాటు సాంకేతిక,వృత్తిపర మైన వృద్ధిలో అత్యాధునిక పరిణామాలకు విద్యార్థులకు తెలియజేయడం ద్వారా ఈఈసీఈ విభాగం విద్యా నైపుణ్యానికి తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

## బైరి ప్రశాంత్ గౌడ్ అధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ అధ్వర్యంలో 2,3,6 వ వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మ శాకీర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేణుకా రెడ్డి, కొంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవి శివాజీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం, ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజి ముదిరాజ్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, అదిరెడ్డి మోహన్ రెడ్డి, దప్పు నరేందర్, చందర్ నాయక్, ఎర్రోల్ల కృష్ణ,పూర్ణచందర్ రావు, అదిరెడ్డి నిశాంత్ రెడ్డి, లోకేశ్, షేక్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ 1800 గజాల పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకొని, ప్రజా అవసరాలకు వినియోగించాలని పార్కు వద్ద నిరసన చేయడమే కాకుండా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నందు సర్వే నెంబరు 181,183 సాయి లక్ష్మి లేఔట్ లో ఓపెన్ ల్యాండ్ ని 2002బి2003 నుంచి గ్రామపంచాయతీ నిధుల నుంచి 6.30 లక్షలు కేటాయించి పార్కుగా అభివృద్ధి చేసారు. 1995 సంవత్సరంలో తప్పుడు డాక్యుమెంటల్ సృష్టించుకుని, కోర్ట్ ఆర్డర్ అంటూ హెచ్ఎండిఏ అనుమతులు పొందడంపై గతంలో ఫిర్యాదు చేసిన అనుమతులు రద్దు చేయకపోవడమే కాకుండా, ఇటీవల కాలంలో మళ్లీ పార్కు స్థలంలో నిర్మాణానికి ప్రయత్నం చేయడం, దానికి హెచ్ఎండిఏ వత్తాసు పలుకుతోందని అన్నారు. గత 5 సంవత్సరాల నుంచి కొందరు వ్యక్తులు పార్క్ స్థలంపై వారి పేరు డాక్యుమెంట్లు సృష్టించుకుని, భవన నిర్మాణం అనుమతి హందా అప్లై చేసుకున్నారు. దాదాపు 1800 గజాల పార్కుస్థలం ఈరోజు ప్రజలకు చెందాల్సిన స్థలం, ప్రైవేటు వ్యక్తులు భవన నిర్మాణ కోసమై అప్లై చేసుకోవడమే కాకుండా ఆ స్థలాన్ని గత 5 సంవత్సరాలు వారి ఆధీనంలోకి తీసుకొని, ఎవ్వరని రానివ్వడం లేదు. ప్రజలకు సంబంధించిన ఓపెన్ ల్యాండ్, పార్కు స్థలం ప్రజలకు చేరే విధంగా అనుమతులు రద్దు చేసి, పూర్తి దర్యాప్తు చేసి ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, వెంకటేష్, పిబి శ్రీనివాస్, ఎల్ల స్వామి, ముఖేష్, రెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నిజాంపేట్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ నిజాంపేట్ చౌరస్తాలో మంగళవారం ముత్తూటి ఫైనాన్స్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చాలివేంద్రాలు ఎంతగానో ఉపయో గపడు తాయని ముత్తూటి ఫైనాన్స్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎంఎఫ్ ఎం. రాజేకుమార్, ఏఎస్ఎమ్ ఎం. నాగేశ్వర్, బిబిఎమ్ ఏ.రాఘవేందర్, క్లస్టర్ హెడ్ మదన్ గోపాల్, జిఎఫ్షెచ్ఎల్ సతీష్ కుమార్, బిడీఈ హెడ్ హరి, బిఎమ్ బాల కొండల్ రెడ్డి, బిసిఎం కె.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగికి విధినిర్వహణలో చేసే సేవలే గుర్తింపునిస్తాయని టి పి టిఎఫ్ రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ రాములు కొండల్ రెడ్డి లు అన్నారు మంగళవారం పెద్ద శంకరంపేట లోని వెంకన్న గారి సంగమేశ్వర్ పదవి విరమణ అభినందన సభ విద్యార్థుల మధ్య ఘనంగా జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వీరు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తాను చేసిన సేవలను వారికి గుర్తింపునిస్తాయని ఈరోజు ఇంత ఘనంగా అభినందన సభ నిర్వహించడం చూస్తుంటే సంగమేశ్వరన్ చేసిన సేవలే ఆయనకు ఈ సన్మాన రూపంలో గుర్తింపునిచ్చినట్లు భావిస్తున్నామని అన్నారు సంగమేశ్వర్ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు అధిరోహింప చేశారని ఒక బీద కుటుంబంలో పుట్టిన ఈయన ఈయన భార్య ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్య నేర్పుతూ తమ పిల్లలను కూడా క్రమశిక్షణతో పెంచి మంచి విద్యాబుద్ధులు చెప్పడం వల్ల నేడు ఇద్దరు కుమార్తెలు డాక్టర్లుగా స్థిరపడ్డారని అన్నారు సన్మాన గ్రహీత సంగమేశ్వర్ మాట్లాడుతూ తాను ఎక్కడ పనిచేసిన నిబద్ధతతో పనిచేశానని విద్యార్థుల కు మంచి భవిష్యత్ ఇవ్వాలని ఉద్దేశంతోనే



పనిచేశామని అన్నారు తన తోటి ఉపాధ్యాయులు తనకు సహకరించడం వల్ల ప్రధానోపాధ్యాయ వృత్తి కూడా సమర్థవంతంగా నిర్వహించానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం కాంప్లెక్స్ ప్రధాన ఉ పాధ్యాయులు విట్టల్ విజయకుమార్ రాజేశ్వర్ శేఖర్ వివిధ సంఘాల నాయకులు బి శ్రీనివాస్ రామచంద్ర చారి కుమార్ మారుతి గోపి ప్రసన్నకుమార్ రామకృష్ణ గౌడ్ గుజ్జరి రవి నందయ్య గారి శ్రీనివాస్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట నూతన ఎస్ఐని సన్మానించిన జర్నలిస్టులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలో నూతన ఎస్ఐ



గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ బండి.రాజేష్,ను నిజాంపేట మండల జర్నలిస్టులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.మండలంలో సైబర్ నేరాలు,మారక దవ్యాలపై,సమాచారాన్ని పోలీస్ శాఖ అందించాలన్నారు.మండలంలో ప్రతి ఒక్కరురోడ్డు భద్రతా నియమాలు శాంతిభద్రతలకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, నవీన్ రెడ్డి, బండారి సిద్ధరాములు, దుబాసి సంజీవ్, బాల్ రాజు, శ్రీకాంత్,పాల్గొన్నారు.

# సిఎంఅర్ఎఫ్ చెక్కులను అందజేసిన సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరంలాంటిది అని సంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ జి అంజయ్య అని తెలిపారు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మంజూరైన లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కులను మంగళవారం నాడు లబ్ధిదారునికి మండల కేంద్రమైన రాయికోడ్ మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేతుల మీదగా అందజేయడం జరిగింది. సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతో చేయుతని స్తుంద న్నారు. అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అని వారు తెలిపారు ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన వారికి సిఎంఅర్ ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



జి అంజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సిం లు, శ్రీ వీరభద్దేశ్వర ఆలయ కమిటీ చైర్మన్, సతీష్ కులకర్ణి, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటి ల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, మాజీ ఉపసర్పంచ్ సంతు పాటేల్, నాయకులు జ్ఞానేశ్వర్, వీరేశం,లక్ష్మణ్,రఫీక్ మియా, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి కళ్యాణానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలపరిధిలోని చల్మేడ గ్రామంలో ఈ నెల 14 న గంగపుత్ర కుల ఆరాధ్య దైవమైన శ్రీ గంగభావని విగ్రహ ప్రతిష్ఠ మరియు కల్యాణినికి హాజరు కావాలని మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు, కు గంగపుత్ర కుల సంఘ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పశువు లు బైఠాయింపు... ప్రాణాలు చేతుల్లో పెట్టుకుని ప్రయాణిస్తున్న వాహనదారులు



సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్....సంగారెడ్డి నగరంలోని రైతు బజార్ సమీప ప్రధాన రహదారి పశువుల తీర్థయాత్రకు మారింది. మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పశువులు రోడ్డుపై స్వేచ్ఛగా సంచరిస్తూ వాహనదారులకు భయానక అనుభూతిని మిగిల్చాయి. ఒకవైపు బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు వేగంగా పరుగులు తీయగా, మరోవైపు పశువులు అడ్డంగా తిరుగుతూ ప్రమాదాలకు దారితీస్తున్నాయి.పెద్ద వాహనాలు ప్రమాదం జరిగి పశువులు మరణిస్తే బాధ్యులు ఎవరు..? “ఒకసారి బ్రేక్ వేయడం ఆలస్యం అయితే ప్రాణం మీదకు వస్తుంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని భావిస్తున్నాం,” అని ఒక ఆటో డ్రైవర్ ఆగ్రహంతో చెప్పాడు. పక్కనే నిలిచిన స్కూటీపై ప్రయాణిస్తున్న తల్లి%-%కొడుకు ఒక్కసారిగా పశువు అడ్డుగా రావడంతో ఒక్క అరుస్తే తప్పిపోయారు.ప్రతిరోజూ వందలాది వాహనాలు వెళ్లే ఈ మార్గంలో పశువుల అడ్డదిడ్డమైన సంచారం ప్రమాదాలకు కారణమవుతోంది. కానీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం తలదూర్చకుండా ఊసరిమ్మడిగా వ్యవహరిస్తుండటంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.“రోడ్డుపై తిరుగుతున్న పశువులు కాదు ప్రమాదం... అవి పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యం!” అని అక్కడే ఉన్న మరో వాహనదారుడు విరుచుకుపడ్డారు. ప్రజా భద్రతను పక్కనపెట్టి ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, రేపు జరిగే ప్రమాదానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అనే ప్రశ్న ఇప్పుడు అందరిలో గుబులు రేపుతోంది.వాహనదారులు, స్థానికులు అధికారులను గట్టిగా హెచ్చరిస్తున్నారు – వెంటనే స్పందించకపోతే ప్రజలు రోడ్డెక్కే అవకాశం లేకపోలేదు.

# సీఎంఆర్ ఎం ఎఫ్ చెక్కులు పంపిణీ



వట్టిపల్లి,సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయంగా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశానుసారం పల్వట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.వీరారెడ్డి గారి ఆధ్వర్యంలో పల్వట్ల గ్రామానికి చెందిన చెల్మేటి సుప్రియ యొక్క సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం నాడు వారికి పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో పల్వట్ల పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పి. జగన్మోహన్ రెడ్డి, వాసీం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కె.రవీందర్ కళ్యాణ్, చెన్నప్ప, భూమయ్య, ఆశయ్య, దావీదు, దశరథ, శంకరయ్య తదితరలు పాల్గొన్నారు.

# అన్నదానం నిర్వహించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు

రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోత్సవాలతో హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా దాదాపు 60 మంది జతలు పాల్గొన్నారు. అనంతరం పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు మరియు సిద్దంకి ప్రభాకర్ రెడ్డి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి సంవత్సరం టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమంలో నిర్వహిస్తామని అన్నారు అంతా కలిసిమెలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అనుగ్రహం, ఆశీర్వాదం గ్రామ ప్రజల మీద ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల



రవీందర్ దంపతులు, సిద్దంకి ప్రభాకర్ రెడ్డి భక్తులకు, గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మద్దూర్/మేజర్ న్యూస్ :మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండలంలో లద్నూర్ ఒక ఆదర్శ వ్యవసాయ గ్రామంగా నిలుస్తోందన్నారు. లద్నూర్ రిజర్వాయర్ లో నీటి లీకేజ్ ద్వారా పంట కాలంలో నీరు నిల్వ లేకపోవడం రైతులకు పెద్ద సమస్యగా మారిందన్నారు. నీరు వచ్చినవి వచ్చినట్టుగా వెళ్లిపోవడం వల్ల నీటిని నిల్వలేని పరిస్థితి నెలకొంది అన్నారు. లద్నూర్ రిజర్వాయర్ పూర్తిగా నింపేందుకు కావాల్సిన గండిరామారం నుండి వచ్చే నీళ్లు ఓఎండి సిబ్బంది 34 రోజులు పాటు సమ్మె చేయడంతో రాలేక పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ యం డి సిబ్బందిని రిక్వెస్ట్ చేసి చివరకు ఉత్తంకుమార్ రెడ్డి చెప్పిన తర్వాత నీళ్లు రావడం జరిగింది అన్నారు. బొమ్మకూరు లెఫ్ట్ కెనాల్ నుంచి లద్నూర్ మీదుగా తపాస్ పల్లి రిజర్వాయర్ లోకి నీళ్లు వెళుతుంటాయి అన్నారు. గతంలో దేవాదులలో 350 క్యూసెక్కుల నీళ్లు ఫేస్ -1 లో 550 క్యూసెక్కుల నీళ్లు ఫేస్-2 లో వచ్చేవి అన్నారు. మూడో పేజీలో 1800 క్యూసెక్కుల నీళ్లు విడుదల కోసం గత ప్రభుత్వం నిర్ణయించగా ఈ ప్రభుత్వం నీటిని విడుదల చేసింది అన్నారు. కాబట్టి వచ్చే వానకాలం నుంచి మూడు పంపుల ద్వారా నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్లను నింపాలన్నారు. మూడు పేజీలలో నీళ్లు వస్తే ఈ ప్రాంతం సస్యశ్యామల అవుతుందన్నారు. మొదటినుంచి పార్టీలకతీతంగా నీళ్లు తీసుకువస్తేనే ఈ ప్రాంతం రైతులు బాగుపడతారని తెలిపారు. కొనుగోలు



కేంద్రాలలో కోతలు లేకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, మాజీ సర్పంచ్ లు జీడి కంటి సుదర్శన్, పుట్ట వెంకట రమణారెడ్డి, రామడుగు బాలరాజు, మాజీ ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్య, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కనకరాజు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



పాపన్నపేట మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం పాపన్నపేట మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. దౌలాపూర్ కు చెందిన రాజా శ్రీధర్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుమారుడు రాజా శ్రీకాంత్ రెడ్డిని, అనంతరం కుర్తివాడ లో పితృ వియోగం కలిగిన కుర్తివాడ పట్లోళ్ల నాగరాజు, వడ్డేపల్లి సంజీవరెడ్డి కుటుంబాలను, అదేవిధంగా లక్ష్మీ నగర్ లో మరో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ జెడ్పిటిసి మల్లప్ప నాయకులు శ్రీకాంతప్ప, జంగం సతీష్, ఆకుల శ్రీనివాస్, పార్శ్వ నర్సింలు గుప్త, ఏగొండ, శ్రీధర్,రాజేందర్, బల్వంతరావు,నరేష్, గౌస్ పాష, మిన్ పూర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

◆ నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి ◆ హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ◆ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట మేజర్ న్యూస్ : కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట పరిధిలో దామరచెరువు గ్రామంలో కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు., అనంతరం రామాయంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసిన కలెక్టర్, రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించిన కలెక్టర్... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల , మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు య-ువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి పొందాలన్నారు.
ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు,సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి




మద్దూర్/మేజర్ న్యూస్ : ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో బిఆర్ఎస్ మద్దూర్,దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ మంద యాదగిరి ల అధ్యక్షతనగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎల్కతుర్తిలో చేపట్టిన రజతోత్సవ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత 16 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీ వేదికగా ప్రజల సమస్యల్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కోటి యాభై రెండు లక్షల ఎకరాల భూమి ధరిణిలో రైతుల పేర్లతో భద్రంగా ఉందని వారికి పూర్తి హక్కులు కల్పించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నేడు జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు నాయకుల కార్యకర్తల దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకటగౌడ్, మహిళా మండలి అధ్యక్షురాలు కర్ర అరుణారెడ్డి, బి ఆర్ ఎస్ వి మద్దూర్, దూల్మిట్ట, మండల అధ్యక్షులు బడుగు సాయిలు, గూడ రవీందర్ రెడ్డి, పోతుగంటి రవీందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి, డిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు మొత్తము 23 దరఖాస్తులు వచ్చి ఉన్నాయి దివ్యాంగుల కొరకు ప్రతినెల మొదటి శనివారంలో ప్రత్యేక ప్రజావాణి కొనసాగుతుందని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు త్వరితగతను పూర్తి చేయాలని కలెక్టర్ గారు జిల్లా అధికారులకు ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ





దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. సదరం సర్టిఫికెట్, రెన్యూవల్ కోసంసంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్లో సిటిజన్ స్లాట్ బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్, నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో వైద్యారోగ్య శాఖ, డీఆర్డీఏ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.(5వ తేదీ శనివారం రోజు సెలవు ఉన్నందున ఈ రోజు మంగళ వారం నిర్వహించడం జరిగింది. ఇక ప్రతి నెల మొదటి శనివారమే దివ్యాంగుల ప్రజావాణి నిర్వహించబడును.

## పల్వట్ల, నాగులపల్లి, గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని పలువట్ల, నాగులపల్లి గ్రామాలలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినారు .పల్వట్ల గ్రామవాసి ,చెలిమిటి సుప్రియ, నాగులపల్లి నివాసి ,బుడయ్యగారి స్వరూప ,చెక్కులు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అశోక్ గౌడ్, విరారెడ్డి, రవీందర్ కళ్యాణ్ , శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

◆ సన్న బియ్యం తో పేదల జీవితాల్లో చిరు నవ్వులు ◆ సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు మేలు.◆ సన్న బియ్యం పేదలకు వరం...జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: సన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.మంగళ వారం సంగారెడ్డి పట్టణం లోని 3వ వార్డులో మంగలి కిట్టు,స్వప్న ల ఇంటి వద్ద కిట్టు కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేశారు. కిట్టు కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీ తో మా కుటుంబం సంతోషంగా ఉందని కిట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. భోజనం అనంతరం రేషన్ షాపును పరిశీలించి , సన్న బియ్యం పంపిణీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 846 రేషన్ షాపులకు గాను 3లక్షల,78 వేల728 రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 7999 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరిగింది.సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేకరీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నారని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారుస్వయంగా కలెక్టరు వివరించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ఎదుట భూవివాదంపై నిరసన



సంగారెడ్డి, మేజర్ న్యూస్....కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో జరిగిన భూమి అక్రమ రిజిస్ట్రేషన్ కేసుపై బాధితులు మరియు కేవీపీఎస్ (కులవివక్ష పోరాట సమితి) సభ్యులు మంగళవారం సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గత తహశీల్దార్ అక్రమంగా భూముల రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ, ఆయన్ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్ మాట్లాడుతూ, "భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని ప్రభుత్వాన్ని కోరారు.ధర్నాలో మల్కాపూర్ గ్రామానికి చెందిన రైతులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. న్యాయంగా తమ హక్కులను సాధించేదాకా పోరాటం కొనసాగుతుందని వారు హెచ్చరించారు.ప్రాంతంలో ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారులు స్పందించి విచారణ చేపడతారా అనే అంశంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది.

# రాజ్యాంగా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు నిరసనలు వ్యక్తం చేయాలి

● చేర్యాల మండల కోఆర్డినేటర్ మేడ శ్రీనివాస్ : కేంద్రంలో పాలించే నేతలు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేర్యాల మండలంలోని కడవేరుగు పెద్దరాజుపేట పోతి రెడ్డిపల్లి గ్రామాలలో జరిగింది. పాదయాత్రలో భాగంగా చేర్యాల మండలంలో కడవెరుగు పెద్దరాజుపేట పోతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు. కడవెరుగు, పెద్దరాజుపేట,పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ర్యాలీలో పాల్గొని ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి చేర్యాల మండల కోఆర్డినేటర్ మెడ శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్ధించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల దేశ ప్రజలు విస్తూపోతున్నారు.రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యంగా అండగా ఉంటుందని అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.గ్రామాలలో



మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో సిసి రోడ్లు కడవేరుగు బ్రిడ్జి నిర్మాణం . ప్రతి గ్రామానికి రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్క సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం భాల చందర్ , డేవిడ్, కోట వెంకటస్వామి, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడపు మహేష్ ఆరుట్ల వినీత్, సన్నీ, రాకేష్,తాళ్లపల్లి రమేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు దాసరి కళావతి వంగ జయ రేకులపల్లి విజయలక్ష్మి మార్కెట్ డైరెక్టర్లు కనుకయ్య, శ్రీను కమిటీ డైరెక్టర్లు జిల్లా నాయకులు మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,పార్టీ అనుబంధ నాయకులు,ప్రజలు ,కో ఆర్డినేటర్లు అందరూ పాల్గొన్నారు..

# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని పేదలపై బారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీ నీ అన్ని కుటుంబాలకు వర్తింపచేయడం లేదని సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చేర్యాల, కొమరవెల్లి మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, ముస్త్యాల ప్రభాకర్, రేపాక కుమార్, బోయిని మల్లేశం, స్వర్గం శ్రీకాంత్, దాసరి బాలస్వామి, యాడారం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు వరం

## - రైతులు దళ్లారా నమ్మి మోసపోవద్దు

రాయపోల్, మేజర్ న్యూస్: యాసంగిలో రైతులు వారి సాగుచేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు దౌల్తాబాద్ సొసైటీ ద్వారా దొమ్మాటలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం కార్యదర్శి మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ పంజాల మల్లేశం గౌడ్, తదితరు కలిసి తరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పరిధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు పేర్కొన్నారు. దళాలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి సెంటర్ల ద్వారా కోనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. మొదటి దశ వేసిన వరి కోతలు కోతదశకు వచయని రైతులు వెంటనే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ 500 బోనస్



ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షబ్బీర్, కనకయ్య, స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాసిం, బొర్రోళ్ళ స్వామి,ఈరన్న గారి శంకర్, రాజు, రాములు, శ్రీనివాస్ రెడ్డి, నర్రా ఎల్లయ్య, గొల్ల మహేష్, కరుణాకర్, మల్లేశం,బుధయ్య,స్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ సమస్యను పరిష్కరించండి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చేరుతున్న మురుగునీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసులు వాపోతున్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన మ్యాన్ హెూల్స్ రోడ్డు కింది భాగంలో కాలనీ ఉండడంతో అవి నిండి పొంగిపొర్లుతున్నాయని ఆ నీరంతారం ఇండ్లలోకి చేరి ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# ఆన్లైన్ ఆటలకు బెట్టింగ్లకు బానిసలు కావద్దు : దుబ్బాక సీఐ పి శ్రీనివాస్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ప్రస్తుత సమాజంలో చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే తేలికగా డబ్బులు సంపాదించవచ్చునే అత్యాశతో ఎంతోమంది య-ువతీ యువకులు ఆన్లైన్ గేమ్స్ వివిధ బెట్టింగ్ యాప్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంట్లోనే ఉండి ఉద్యోగాలు చేస్తూ వేలకు వేలు సంపాదించవచ్చుంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలతో యువతి యువకులు గృహిణులు సైబర్ మోసాలకు గురవుతున్నారని వాటి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో అత్యాశ నిర్లక్ష్యమే సైబర్ నేరాలకు పునాది అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్స్టంట్ లోన్ యాప్ల పేరుతో ఎంతో మంది యువకులు అప్పుల పాలై వాటిని తీర్చలేక లోన్ యాప్ నిర్వాహకుల ఒత్తిళు బెదిరింపులతో ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ జరుగుతున్న నేపథ్యంలో యువత ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్లకు పాల్పడవద్దని ఆన్లైన్ గేమ్స్ కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులు దురలవాట్లకు బానిసలు కాకుండా క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# తహసిల్దారును కలిసిన మీడియా బృందం



కొండాపూర్ మెజర్ న్యూస్: కొండాపూర్ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను కొండాపూర్ మండలం పత్రిక విలేకరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో రెవెన్యూ పరంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి సమస్యల గురించి తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రేషన్ షాపుల్లో సమయానికి లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందిస్తున్నారా. కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా సత్వరమే అందిస్తున్నామని. భూమికి సంబంధించిన సమస్యల పరిష్క రానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందించే సేవలు గురించి సమస్యల పరిష్కారానికి మీడియా వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్ కొండాపూర్ మండలం పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

# సిఐ రవీందర్ రెడ్డి'కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వాడలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు అన్నివేళలా కృషి చేస్తు, ప్రజల ఫిర్యాదులకు తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని పోలీసులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రమణయ్య, సాంబయ్య, రఘుపతి రెడ్డి, శ్రీను, పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జోగినాథ స్వామి రథం ఊరేగింపు

**- భారీగా పోలీసు బందోబస్తు - వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



అందోల్ మేజర్ న్యూస్: శ్రీ జోగినాథ రథోత్సవ ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన 50 ఫీట్ల పంచలోహ రథాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఐదు అంతస్తుల రథంలో నందీశ్వరుడు, గణపతి, శివలింగం, దుర్గామాత, జోగినాథ స్వామి దివ్యమూర్తులను ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భాగంగా జోగినాథ ఆలయం వద్ద ఉన్న రథాన్ని స్థానిక గౌని చౌరస్తాకు తీసుకువెళ్లి సాంప్రదాయాల ప్రకారం శ్రీ జోగినాథ రథోత్సవ కమిటీ అధ్యక్షులు డాకూరి శివశంకర్, కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, రథాన్ని ముందుకు సాగింది. శివ నామ స్మరణ చేసుకుంటూ జోగినాథ్ మహారాజ్ కి జై జై అంటూ శ్రీ పోచమ్మ దేవాలయం, హనుమాన్ దేవాలయం మీదుగా భక్తి పాటలు పాడుకుంటూ ప్రధాన రహదారుల గుండా జోగినాథ ఆలయం వరకు ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో ఊరేగింపు సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రమణీయంగా రథోత్సవం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొనిపెద్దశంకరంపేటలో సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం వేకువ జామున వరకు శ్రీ సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా రమణీయంగా నిర్వహించారు. రథం ముందు వేధబ్రాహ్మణులచే హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల, లక్ష్మణ విగ్రహాలను రథంపై ఉంచి పట్టణ పురవీధులగుండా రథాన్ని ఊరేగించారు. రథంను కాషాయ జెండాలతో, రకరకాల పూలతో పాటు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. యువకులు, పెద్దలు జైశ్రీరాం, జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రామాలయం నుండి పట్టణ పురవీధులగుండా భవానీ మాత ఆలయ కమాన్ వరకు రథాన్ని ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, ఆలయ కమిటీ సభ్యులు జంగం శ్రీనివాస్, సుభాస్ గౌడ్, రాగం సిద్దు, రాగం శ్రీను, మురళి పంతులు. కందుకూరి రవీందర్ ఆర్ఎన్ సంతోష్, అన్నారం సత్యనారాయణ, గంగారెడ్డి, , గ్రామ పెద్దలు, ఆయా కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 10న, చిన్న కిష్టాపూర్‌కు మందకృష్ణ మాదిగ రాక



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న కిస్టాపూర్ గ్రామానికి గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రాక,సమతవాది స్వాతంత్ర సమరయోధుడు భారత నిర్మాణం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డా.బాబు జజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినా ఎమ్మార్పీఎస్ మండల జిల్లా నాయకులు ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మైస రాములు మాదిగ,ముంద్రాతి కృష్ణ మాదిగ,ఉబ్బని ఆంజనేయులు మాదిగ,కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు చిన్నారాజీ గారి కిషన్, ఉపాధ్యక్షుడు బండారి మల్లేశ్,చిన్న కిష్టాపూర్ గ్రామ అధ్యక్షుడు సోమి కర్ణకార్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రోళ్ళ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ జాతరకు రావాలని ఎస్ఐకి ఆహ్వానం



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో పెద్దమ్మ జాతర ఉత్సవాలకు రావాలని రామాయంపేట ఎస్సై బాలరాజుకు గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 17వ తేదీ నుండి నాలుగు రోజులపాటు గ్రామంలో జాతర ఉత్సవాలు జరుగుతాయని ఈ సందర్భంగా సంఘం నాయకులు తెలిపారు. శాంతియుతంగా జాతర ఉత్సవాలు జరుపుకోవాలని అనవసరంగా గొడవలు పడి ఇబ్బందులకు గురి కావద్దని, అందరూ సంతోషంగా ఉండి జాతర ఉత్సవాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు వారికి సూచించారు.

# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న

## కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో పనిచేస్తున్న కూలీలు మండుటెండలో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకంలో చట్టంలో పొందుపరిచిన అంశాల మేరకు కనీస సౌకర్యాలు కరువాయాయని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ తెలిపారు. ఉపాధి హామీ కూలీల నిత్యం మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు పని వద్ద నీడ సౌకర్యం మంచినీటి సౌకర్యం ఫెస్ట్ సైజు బాక్స్ లాంటి కనీస సౌకర్యాలు ఉపాధి హామీ చట్టంలో ఉన్నప్పటికీ ఈ విధమైన సౌకర్యాలు లేకపోవడం గమనార్హం అదేవిధంగా ఎండాకాలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉం దేందుకు పని వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలి. ఇలాంటి సౌకర్యాలు లేకుండానే ఉపాధి కూలీలు నిత్యం పనులు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మహిళలు పాల్గొన్నారు.

# చర్ల గోపులారం గ్రామానికి సంగారెడ్డి ఆర్టీసీ బస్సు

కొండాపూర్ మేజర్ న్యూస్: సంగారెడ్డి డిపో నుంచి కొండాపూర్ వయా దోబ్బకుంట హరిదాస్ పూర్ ,చర్ల గోపులారం వరకు బస్సును ఈరోజు నుంచి గోపులారం వరకు నడపాలని ఆర్టీసీ సిబ్బందికి తెలియజేసిన. ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేపల్లి చెరువు కట్ట గత నాలుగు సంవత్సరాలు ముందు తెగిపోవడంతో అప్పటినుండి గోపులారం గ్రామానికి ఆర్టీసీ బస్సును నడపకుండా నిలిపివేశారు. ఈ విషయం సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దృష్టికి శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారుTGIIC . చైర్మన్ గార్ల దృష్టికి చర్ల గోపులారం గ్రామ ప్రజలు మా ఊరికి బస్సులు నడిపే విధంగా ఆర్టీసీ అధికారులకు తెలియజేయాలని కోరడంతో వారు ఆర్టీసీ ఆర్ఎం గారికి మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆదేశాలు ఇవ్వడంతో ఈరోజు చర్లగోపులారం గ్రామానికి బస్సును ఆర్టీసీ అధికారులు పంపించరు ఈ సందర్భంగా ప్రేమనందం మాట్లాడుతూ... గతంలో ఆర్టీసీ సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ మల్లేపల్లి చర్ల గోపులారం తేర్పోల్ హరిదాస్ పూర్ బస్సు నడిపేవారు. మల్లేపల్లి చెరువు కట్ట తెగిపోవడంతో అంతరాయం ఏర్పడినందున బస్సును ఇప్పటివరకు నడపలేదు. కాబట్టి ఆర్టీసీ ఆర్.ఎం , ఆర్టీసీ డిపో మేనేజర్ సంగారెడ్డి నుంచి ఆర్టీసీ బస్సు గతంలో మల్కాపూర్ టు మల్లేపల్లి చర్ల గోపులారం తెర్పోల్ హరిదాస్ పూర్ వరకు ఆర్టీసీ బస్సు నడిపేవారు. ముందు నడిపిన విధంగానే బస్సు నడిపినట్లు అయితే హరిదాస్ పూర్ నుంచి తెర్పోల్ నుంచి చెర్ల గోపారం మల్లేపల్లి మల్కాపూర్ నుంచి సంగారెడ్డికి వివిధ పనుల మీద ప్రజలు వస్తూపోతూ ఉంటారు స్కూల్ విద్యార్థులకు కూడా వస్తుంటారు మహిళలు కూడా మల్లేపల్లి కంపెనీలలో



పనిచేయుటకు వెళుతుంటారు మార్కెట్ కు సంగారెడ్డికే వెళుతుంటారు, గ్రామాల నుంచి సంగారెడ్డి లో ఉన్న స్కూళ్లకు కాలేజీలకు విద్యార్థులు వెళుతుంటారు, కాబట్టి సంగారెడ్డి టు హరిదాస్ పూర్ వరకు నడపాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈరోజు చర్ల గోపాల గ్రామానికి ఆర్టిసి బస్సు వచ్చినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,డీ. ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ గారు, మరియు మాజీ సర్పంచ్ పట్నం రత్నయ్య, డి. కిష్టయ్య, పేట ఏలియా, గుంతపల్లి ప్రేమానందం, మ్యాతరి భాస్కర్, అమృదీ శ్రీధర్, చాకలి కుమార్, చిన్న జ్యోతి, కిందింటి పుష్పమ్మ, డి. చంద్రమ్మ, కిందింటి రత్నయ్య, ఆర్టీసీ డ్రైవర్ మరియు కండక్టర్లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వానిది కీలకపాత్ర

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వానిది పాత్ర కీలకమైంది.కుకునూరుపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బోనాల రాజు అన్నారు. సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిదా అన్నట్లు కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం ఆర్భాటాలకు దిగుతున్నారని తెలిపారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ,ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యువజన పథకం నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ



ప్రక్రియలు కేంద్ర ప్రభుత్వం భారీ మె-ొత్తం రాయితీని భరిస్తుందన్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేసే బియ్యంలో కేంద్రం వాటా ఐదుకిలోలు అని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో పేదల కంచంలో సన్న బువ్వ అంస్తున్న ఘనతబిజెపి ప్రభుత్వం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనికాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం



మేజర్ న్యూస్,నంగునూరు: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి తర్వాత వచ్చే ఏకాదశి రోజు నుంచి అరు శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవాలను నిర్వహిస్తారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం అక్కడినుండి వచ్చిన తలంబ్రాలతో ఏకాదశి రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. వార్షికోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అయిన ఏకాదశి రోజు సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగానే మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం ఉదయం విశ్వక్సేనుడి ఆరాధనతో వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పుణ్యాహవాచనం, రక్షాబంధనం కార్యక్రమాలు నిర్వహించారు. పుట్ట బంగారం తెచ్చి, అంకురారోహణం కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం కార్యక్రమం అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేదోక్తంగా నిర్వహించారు. అంతకుముందు భద్రాచలం నుంచి తీసుకువచ్చిన తలంబ్రాలను, ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించి ఆలయంలోని కళ్యాణ మంటపానికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సందర్భంగా మహిళలు శ్రీసీతారామచంద్రులకు ఒడి బియ్యం సమర్పించారు. కళ్యాణం అనంతరం నిత్య హవనం, బలిహరణం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## యువిక- 2025 ప్రోగ్రాంకు లచ్చపేట మోడల్ స్కూల్ నుండి
# ఎంపికైన విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి జోగి ప్రభుదాస్

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ఇస్రో వారి ప్రతిష్టాత్మక ప్రోగ్రాం యువిక 2025 ప్రోగ్రాం కు లచ్చపెట మోడల్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణా రాష్ట్రము నుండి 12 మంది విద్యార్థులు ఎంపికైతే ముగ్గురు విద్యార్థులు దుబ్బాక మున్సిపాలిటీలోని లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చ పేటకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మాద బోయిన హర్షవర్ధన్ గుంటి కౌశిక్ బండారి సుశాంత్ వీరికి ఉపగ్రహ నిర్మాణం రాకెట్ లాంచింగ్ అంతరిక్ష పరిజ్ఞానం పై 15 రోజులపాటు శ్రీహరికోటలో అవగాహన కల్పిస్తారు. వారికి మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు ఉపాధ్యాయులు నాగరాజు మదన్ మోహన్ నరేష్



జ్యోతి పిఈటీ రవీందర్ ఉపాధ్యాయులు సిఆర్పి టి నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు
## మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో సిఐ ఎం.రవీందర్ రెడ్డి'తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మౌలిక వసతులను కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు హెచ్ఎం మంగీలాల్'తో కలిసి మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్ శారదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి పథకం
## పేద ప్రజలకు ఆర్థిక భరోసా
### : మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్



మర్కుక్ మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రాష్ట్ర ప్రజలకు అందించే డబ్బులు వారికి ఆర్థిక భరోసా కలిగిస్తుందని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన చింతకాయల దివ్య కు సీఎం సహాయ నిధి నుండి 60 వేల రూపాయలు మంజూరు కావడంతో మంగళవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బాపురెడ్డి, సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు



రేగోడు మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశా నుసారం మం గళవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి 15 మంది లబ్ధిదారులకు రూ:5 లక్షల 94వెయ్యిల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగమేశ్వర్, భద్రారెడ్డి, పార్టీ శ్రేణులు వెంకట్ రామ్ రెడ్డి,దర్శన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న డాక్టర్ సుద్దాల అశోక్ తేజ శ్రీ శూద్ర గంగ కావ్య గాన సభ

సిద్దిపేట:మేజర్ న్యూస్: జాతీయ సినీ,గేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ శ్రీ శూద్ర గంగ కావ్య గానం ఈ నెల 12న నిర్వహించనున్నట్లు తెలిపారు తెలంగాణా ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు రంగాచారి,సీనియర్ జర్నలిస్టు విష్ణు ప్రసాద్.ఈ సంధర్భంగా మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి లోక కవి, తెలంగాణా రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ, తెలంగాణా సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ నందిని సిద్ధారెడ్డి,సిద్ధిపేట మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు, కవులు అన్నవరపు దేవేందర్,తైదల అంజయ్య,రచయిత్రి సువర్ణాదేవి,గొర్ల పెంపకందార్ల రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరియాదవ్,పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్కరసు ప్రభాకర్ వర్మ,టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్,సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోపాలస్వామితో పాటు పలువురు కవులు,కళాకారులు హాజరవుతారని తెలిపారు.డాక్టర్ సుద్దాల అశోక్ తేజ ప్రజా,సినీ గేయ రచయితని సాహిత్య రంగంలో ఆయనది ప్రత్యేక స్థానం అన్నారు. సినిమాల్లో ఆయన రాసిన పాటలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

ప్రజా కవిగానూ అదే స్థాయిలో పేరున్న కవిగా గుర్తింపు పొందారని అన్నారు.తండ్రి సుద్దాల హనుమంతు వారసత్వంతో ప్రజా కవిత్వం రాస్తున్నారని చెప్పారు.అదే కోవలో శ్రీ శూద్ర గంగ కావ్య రచన చేశారని కావ్య గానం వినడం వల్ల ఎన్నో విషయాలు,పురాణాలు,నిగూఢంగా దాగున్న అంశాలు తెలుసుకోవచ్చన్నా రు.సిద్ధిపేటలోని విపంచి కళా నిలయంలో ఈ నెల 12న సాయంత్రం ఐదు గంటలకు శ్రీ శూద్ర గంగ కావ్య గాన సభ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక వాదులు,మేదావులు,విద్యావంతులు, కవులు,కళాకారులు ఈ సభకు భారీగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మద్దూర్/మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో మంగళవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది అన్నారు. అధికారుల సూచనలను పాటిస్తూ రైతులు ధాన్యాన్ని నాణ్యతతో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. దళారులను ఆశ్రయించి ఎవరు మోసపోకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో బోయిని శ్రీధర్, పిఏసిఎస్ సిబ్బంది వజ్జల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు బత్తిని రాజు, బోడపట్ల ప్రవీణ్, గ్రామ రైతులు హమాలీ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరైన వైద్యం అందించకనే మృతి చెందాడని ఆందోళన

నర్సాపూర్, సూర్య మేజర్ న్యూస్ : సరైన వైద్యం అందిచకనే వ్యక్తి మృతి చెందాడని నర్సాపూర్ పట్టణంలోని కేఏకే దావాఖానా ముందు మృతుడి బంధువులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్లితే మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం అహ్మద్నగర్ గ్రామానికి చెందిన మరాఠి వెంకాగౌడ్ ఈ నెల 5వ తేదిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైనాడు. చికిత్స నిమిత్తం నర్సాపూర్ పట్టణంలోని కేఏకే ప్రైవేట్ దావాఖానాలో చేరడం జరిగింది. ఈ నెల 5వ తేది నుండి 7వ తేది ఉదయం 11 గంటల వరకు దావాఖానాలో ఉంచుకొని చికిత్స అందించకుండా నిర్లక్ష్యం చేయడంతో హైదరాబాద్లోని వేరే దావాఖానాకు తీసుకెళ్ళడం జరిగిందని బంధువులు వాపోయారు. దావాఖానాలో చికిత్స పొందుతూ ఈ నెల 7వ తేదీన మరాఠి వెంకాగౌడ్ మృతి చెందారు. కాగా మంగళవారం నాడు మృతుడి బంధువులు, గ్రామస్తులు మృతదేహంతో కేఏకే దావాఖానా ముందు ఆందోళన చేపట్టారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులకు, బంధువులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చెలరేగింది. దావాఖానా సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే మరాఠి వెంకాగౌడ్ మృతి చెందాడని బంధువులు, గ్రామస్తులు ఆరోపించారు. నష్టపరిహారం చెల్లిస్తామని దావాఖానా సిబ్బంది తెలపడంతో బంధువులు, గ్రామస్తులు ఆందోళన విరమించి మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్ళారు. దావాఖానాలో మరో మహిళ సైతం ఆమె ఆవేధనను వ్యక్తపరిచారు. తన భర్తకు కేఏకే దావాఖానాలోనే సరైన చికిత్స అందించలేదని, డబ్బులు మాత్రం పెద్ద ఎత్తున వసూళ్లు చేశారని ఆరోపించింది. ఈ విషయంపై దావాఖానా సిబ్బందిని వివరణ కోరగా రాత్రి సమయంలోనే పరిస్థితి విషమించగా వేరే దావాఖానాకు తీసుకెళ్ళాలని కోరామని అందుకు వారు ఉదయాన్నే వెళ్తామని చెప్పారని వెల్లడించారు.






సదరు వ్యక్తి మృతి చెందడంతో రూ.4,50,000 నష్టపరిహారం చెల్లిస్తామని దవఖాన సిబ్బంది వెల్లడించారు.

## అడ్డగోలుగా పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించాలి

తూప్రాన్ మేజర్ న్యూస్:అడ్డగోలుగా పెంచిన ఇంటిపన్నులను వెంటనే తగ్గించాలని, తొందరపడి ఎవరు పనులు చెల్లించవద్దని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రాగానే తూప్రాన్ మున్సిపాలిటీలో ప్రజల సహకారంతోని టిఆర్ఎస్ జెండా రెపరెపలాడుతుందని.పెంచిన పనుల పాత పద్ధతిని తగ్గిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్డగోలుగా పెంచిన పనులు తగ్గించాలని కోరుతూ తూప్రాన్ డిఎస్పి దగ్గర అనుమతి తీసుకొని ర్యాలీగా మున్సిపల్ ఆఫీస్ కు బయలుదేరామని, పన్నుల పెంపుపై మున్సిపల్ కమిషనర్ను నిలదీస్తే అప్పటి కమిషనర్ కాజా మొయినుద్దీన్ మాపై అక్రమ కేసులు పెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే పాత పనుల విధానాన్ని కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తూప్రాన్ మున్సిపాలిటీకి అభివృద్ధి చేయాలనుకుంటే చేయాలి కానీ ప్రశ్నించే గొంతును నొక్కవొద్దని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి సవాల్ చేశారు , గత సంవత్సరం పార్టీ లకు అతీతంగా ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కమిషనర్ కు



మెమోరాండం ఇచ్చినందుకు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు 19పై అక్రమ కేసులు బనాయించారని, స్థానిక ఎస్ఐ శివానందం మంగళవారం ఉదయం నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యలింగం, తలారి మల్లేష్, బొంది వెంకట్ గౌడ్, ఎస్.కె సత్తార్, ప్రవీణ్, శివ, ఇమ్రాన్ భాయ్, ఏర్పుల బాలరాజ్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు – ఘనంగా బోనాల ఊరేగింపు



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోని సునీత రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ మాత దేవాలయ జాతర ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. జాతర ఉత్సవాలో భాగంగా మంగళవారం ఉదయం ఒగ్గు కళాకారుల ఆట పాటల మధ్య ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు సాయంత్రం మహిళలు బోనాలను అందంగా తయారుచేసి డిజె సౌండ్ల డప్పు చప్పట్ల శివసతుల ఆటపాటల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు జాతర ఉత్సవాలకు వచ్చిన వారికి మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్, కుమ్మరి నాగేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ జాతర ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డు, 9వ వార్డు లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ పేరుతో డాక్టర్ బి అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ గుప్త తో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు మామిళ్ల కృష్ణ, నాగరాజు, మాజీ కౌన్సిలర్ రాజు , భగవాన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఉమర్, దుర్గం నాగేష్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ – బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మంగళవారం యావపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికీ చెక్కులు పంపిణీ చేశారు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తోపాటు మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో చెందిన కొత్త లక్ష్మీనరసమ్మ, 27 వేలు జిన్నతార ప్రసన్నకు 24500 మరియు గుర్రాల ప్రవీణ్ (చేబర్తి) 24 వేలు, నిమ్మ కరుణాకర్ (దాచారం) 13 వేలు మంజూరు మంజూరైనట్లు తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు,